# మాజీ ఎమ్మెల్యే కందాళ ఆత్మీయ పరామర్శ











**పాలేరు ప్రతినిధి, కెరటం న్యూస్**

పాలేరు నియోజకవర్గ ప్రజలు ఎప్పుడు ఏ కష్టాల్లో ఉన్నా నేనున్నాను.. అంటూ భుజం తట్టి, భరోసా నింపే పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తాగాగా బుధవారం నియోజకవర్గంలోని తన పార్టీ కార్యకర్తలను కలుసుకుని వారికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అభయం ఇచ్చారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతారల్లో ఉన్న బాధితులు, ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన వారిని నేరుగా కలుసుకునేందుకు వారిండ్లకు వెళ్లారు. వివిధ ఇబ్బందుల్లో ఉన్నవారికి తాను అండగా ఉన్నానని ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి చెందినా ఏమాత్రం నిరాశ చెందకుండా ప్రజల బాగోగులు చూసుకునేందుకు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఆదుకునేందుకు ముందుకు వస్తున్నారు. కాగా బుధవారం మాజీ ఎమ్మెల్యే కందాళ నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో ఇటీవల యాక్సిడెంట్ గురై అనారోగ్యంతో బాధపడుతున్న కుక్కల శ్రీనుని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితుల గురుంచి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల మరణించిన కుక్కల సైదమ్మ, లక్ష్మీ చిత్ర పట్టాలకు పులువేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఖమ్మం జిల్లా మాజీ మత్స్య శాఖ చైర్మన్ యడవల్లి చంద్రయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న కందాళ ఉపేందర్ రెడ్డి వారి స్వగృహం చెర్వుమదారంలో చంద్రయ్య చిత్ర పట్టానికి పులువేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గువ్వలగూడెం గ్రామ బీఆర్ఎస్ పార్టీ శాఖ అధ్యక్షులు బొల్లికొండ వెంకట నారాయణ కుటుంబాన్ని పరామర్శించిన కందాళ వారిని ఓదార్చారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన బొల్లికొండ గురవయ్య చిత్రపటానికి పూలువేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారి కుమారుడు వెంకట నారాయణని ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించిన కందాళ ఉపేందర్ రెడ్డి వారికి అండగా ఉంటానని అన్నారు. అనంతరం నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామంలో అంబేడ్కర్ యువజన సంఘం మరియు ఎస్సీ కాలనీ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని కందాళ ఉపేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల, గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.